TGTEL/26/A4846

# నవ సంఘర్షణ

తెలుగు దినపత్రిక

www.navasangharshana.com

CEO &Chief Editor: Medi Naresh

హైదరాబాద్ సంపుటి: 01. సంచిక: 31 సోమవారం 31-08-2026 చీఫ్ ఎడిటర్: మేడి నరేష్ పేజీలు-8 వేల:2.00/-

## 18,600 అడుగుల ఎత్తులో డేరింగ్ ఆపరేషన్

### రోగిని కాపాడిన ఆర్మీ

**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**



లద్దాఖ్‌లోని నన్ కున్ పర్వత శ్రేణి సమీపంలో భారత సైనికులు చేపట్టిన అత్యంత సాహసోపేతమైన 'హై-ఆల్టిట్యూడ్' రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. సుమారు 18,600 అడుగుల ఎత్తులో నిటారుగా ఉన్న కొండవాలు నుంచి ఓ రోగిని సైనిక సిబ్బంది సురక్షితంగా తరలించారు. అత్యంత క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఫొటోలను, వీడియోను భారత సైన్యానికి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కోర్ సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. ఈ రెస్క్యూ మిషన్‌కు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆ ప్రాంతంలో గాలులు తీవ్రంగా వీయడంతోపాటు, సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉండటం వల్ల గాలి సాంద్రత తక్కువ. దీంతో హెలికాప్టర్ ఇంజిన్ పనితీరు, రోటర్ లిఫ్ట్, బరువును మోసే సామర్థ్యం తగ్గే పరిస్థితి ఏర్పడింది. రోగి ఉన్న ప్రదేశంలో హెలికాప్టర్‌ను పూర్తిగా ల్యాండ్ చేయడానికి సరైన స్థలం లేదు. ఈ పరిస్థితిని ముందుగానే అంచనావేసి, హెలికాప్టర్ బరువును తగ్గించే చర్యలు చేపట్టింది. రోగి వద్దకు చేరుకున్న తర్వాత పూర్తిస్థాయిలో ల్యాండింగ్ అవసరం లేకుండానే గ్రౌండ్ టీమ్ రోగిని హెలికాప్టర్‌లోకి తరలించింది. తాజా రెస్క్యూ ఆపరేషన్ భారత సైనికుల అసాధారణ నైపుణ్యం, ధైర్యసాహసాలను మరోసారి ప్రపంచానికి చాటింది

# నేడే ఛలో నిజామాబాద్

# పాంచజన్య సంకల్ప సభ

## తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత భారీ సభ

- ఇందూరు వేదికగా రాజకీయ పునరేకీకరణ
- రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత అడుగులు
- నిజామాబాద్ వేదికగా పాంచజన్య సంకల్ప సభ
- తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు తర్వాత మొదటిసారి సొంతగడ్డపైకి కవిత










**నిజామాబాద్ :ఆగస్టు 30 నవ సంఘర్షణ**

ఇందూరు వేదికగా రాజకీయ పునరేకీకరణకు బీజం వేస్తున్నారు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ నుంచి సమర శంఖం పూరించబోతున్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కవిత పావులు కదుపుతున్నారు. 2014లో ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 9 అసెంబ్లీ, రెండు లోక్ సభ నియోజకవర్గాల్లో సీనియర్ నాయకులను మట్టి కరిపించడంలో కవిత వ్యూహ రచన ఎంతో ఉంది. తాను నిజామాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికవగా జహీరాబాద్ లోక్ సభ స్థానంలో కొత్త అభ్యర్థిని గెలిపించారు. తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో గెలిచిన తొమ్మిది మందిలో నలుగురు అది వరకే ఎమ్మెల్యేలుగా గెలవగా ఐదుగురు మొదటి విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. సీనియర్, జూనియర్ నాయకులతో పాటు పార్టీ శ్రేణులను తెలంగాణవాదులను ఏకం చేసి అన్ని స్థానాల్లో పార్టీ విజయం సాధించడంలో కవిత క్రియాశీలంగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజామాబాద్ ఎమ్మెల్యే పదవికి ఎండల లక్ష్మీనారాయణ రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు దిగితే కలిపి బలపం కట్టుకొని ప్రతి ఇంటికి తిరిగి సీనియర్ నాయకుడు డీఎస్ పై విజయం సాధించడంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా బతుకమ్మ ప్రశస్తిని విశ్వవ్యాప్తం చేసిన కవిత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఖిల్లా రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి తాను ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులు తీసుకున్న కవిత కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత సోమవారం మొదటిసారిగా ఇందూరు గడ్డపై అడుగు పెడుతున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన ఎజెండా అయిన పాంచజన్యం ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ సభ ఏర్పాటు చేశారు. పార్టీ ప్రధాన ఎజెండాను ప్రజలకు వివరించడంతో పాటు ఇదే వేదికపై నుంచి ఉమ్మడి నిజామాబాద్ నేతల రాజకీయ పునరేకీకరణకు పిలుపునివ్వనున్నారు. వివిధ పార్టీల్లో ఉన్న తెలంగాణవాదులను, తెలంగాణ ఉద్యమకారులను, ఈ గడ్డపై మమకారం ఉన్న నేతలను ఏకతాటిపైకి తెచ్చి రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా అడుగులు చేస్తున్నారు. నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్ లో సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు నిర్వహించే పాంచజన్య సంకల్ప సభకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 25 వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలను తరలిస్తున్నారు. ఇదే వేదిక పై నుంచి కల్వకుంట్ల కవిత పాంచజన్యం పూరించి తనకు రాజకీయ భిక్ష పెట్టిన నిజామాబాద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. సాధించుకున్న భౌగోళిక తెలంగాణను సబ్బండ వర్గాల వికాసం, సాధికారత సాధించిన సామాజిక న్యాయ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు బ్లూ ప్రింట్ ప్రకటించనున్నారు. నిరుపేదలు, పేదలు, మధ్య తరగతి ప్రజలు తమ సంపాదనలో సింహభాగం విద్య, వైద్యానికే ఖర్చు చేస్తుండటంతో విద్య, వైద్యం పూర్తి ఉచితంగా ఇవ్వనున్నట్టు ప్రకటించనున్నారు. నిరుద్యోగ యువతకు 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతో పాటు తెలంగాణ ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరీ పోస్టులు ఇవ్వనున్నట్టు ప్రకటిస్తారు. యువతకు స్వయం ఉపాధి కోసం బ్యాంక్ లింకేజీతో సంబంధం లేకుండా

-మిగతా 2 లో

## కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన గాంధీ.

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 నవ సంఘర్షణ**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజగూడ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ వారి సీఎస్ఆర్ నిధులతో కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు త్రజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు , విద్యార్థులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పియేసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ వారి సిఎస్ఆర్ నిధులతో రూ.ఒక కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని తెలియచేశారు. ఈ రోజు పాఠశాల కు పండుగ రోజు అని , విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని వారి బంగారు భవిష్యత్తుకు పునాది లాంటిది ప్రాథమిక విద్య అని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో, కొత్త సొగసుల తో భవనం ను నిర్మించడం జరుగుతుంది అని, అదనపు తరగతి గదుల తో పాటు టాయిలెట్ బ్లాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, పాఠశాల భవనం నిర్మాణం



పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత పిల్లలకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే విధంగా నిర్మించడం జరుగుతుంది అని, క్లాస్ రూమ్ లను అన్ని ప్రశాంతమైన వాతావరణం కల్పించడం జరుగుతుంది అని తెలియాచేసారు.
సీఎస్ఆర్ ప్రతినిధులు దేవుడితో సమానం అని, ఒక యజ్ఞం లాగా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని, సామాజిక బాధ్యత గా ప్రతి ఒక్కరూ సేవ చేయాలని, పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజంకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, విద్యార్థులు ఒక మంచి లక్ష్యం ఏర్పరచుకొని, మంచి క్రమ శిక్షణ, ఏకాగ్రతతో, సడలని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి ఎంతగానో కృషి చేస్తున్నారు అని, మియాపూర్ 10 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియన్ పాఠశాలకు ఇటీవలే శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, త్వరలోనే పనులు ప్రారంభించుకోవడం జరుగుతుంది అని, మరియు కొండాపూర్ మరియు చందానగర్ లో కోర్ అర్బన్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో , సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు, తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన ని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ చైర్మన్ వివేక్ సచిన్ మెతుకు, వైస్ చైర్మన్ కృష్ణ అగర్వాల్, సెక్రటరీ వికాస్ పామునుగుల్ల, ట్రెజరర్ ఆయుష్ అగర్వాల్, స్మితా మెంబెర్స్ సానిత్ గాంధీ, రమణ్ , విక్రమ్ సూర్య తేజ, మన్మిత్ , నమన్ ,అంకిత్, గౌరవ్, కునాల్ , గిరీష్, రమేష్ కుమార్ మరియు హెడ్ మాస్టర్ సరిత నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ, సురేష్, వెంకటేష్, వేణు గోపాల్ రెడ్డి, రవి, శ్రీనివాస్, పింటు, మల్లేష్ , జగదీష్ ,సల్లవుద్దీన్, రాజు, నాగేష్, అనిల్ , కిరణ్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఛలో నిజామాబాద్
# పాంచజన్య సంకల్ప సభ

(మొదటి తరువాయి)

రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి లోన్లు ఇప్పించే విధానం ప్రకటించనున్నారు. రైతును రాజును చేసేందుకు తాము ఏం చేయబోతున్నామో వివరిస్తారు. సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం తాము తీసుకున్న సంకల్పాన్ని వివరిస్తారు.

**కవిత గారి పర్యటన ఇలా**

సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇందల్వాయి మండలం గన్నారంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగురవేస్తారు

మాధవ నగర్ సాయిబాబా గుడి వద్ద నుంచి ర్యాలీగా నిజామాబాద్ నగరానికి బయల్దేరుతారు.

ర్యాలీ రూట్ మ్యాప్

మాధవ నగర్ సాయిబాబా ఆలయం నుంచి పులాంగ్ చౌరస్తా, రాజ రాజేంద్ర చౌరస్తా, పెద్ద బజార్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, బస్టాండ్ మీదుగా ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 3.45 గంటల మధ్య సమావేశ వేదిక వద్దకు కవిత చేరుకుంటారు.




సభకు భారీ ఏర్పాట్లు

నిజామాబాద్ ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న పాంచజన్య సంకల్ప సభ కు తెలంగాణ రక్షణ సేన నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ పట్టణంలోని అన్ని కూడళ్లను పార్టీ జెండాలు, తోరణాలతో నింపేశారు. నిజామాబాద్ కు వచ్చే అన్ని దారుల్లో సభకు సంబంధించిన భారీ ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేశారు. సభకు తరలివచ్చే వేలాది మంది నాయకులు, కార్యకర్తల కోసం కలెక్టరేట్ గ్రౌండ్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలు, కార్యకర్తల కోసం తాగునీరు సహా ఇతర ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉంచారు. పాంచజన్య సంకల్ప సభ అనంతరం కవిత నందిపేట మండలం సీహెచ్ కొండూరులోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# ప్రజలకు డిజిటల్ సేవలందించాలనే ఆలోచన అభినందనీయం

### శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 నవ సంఘర్షణ:**
షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో వినయ్ ఏర్పాటు చేసిన శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని



రకాల ఆన్లైన్ సేవలు ఒకే చోట లభించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ,సెంటర్ నిర్వాహకులకు వ్యాపారంలో మంచి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చెట్ల పావని నర్సింలు,కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,మాజీ సింగల్ విండో డైరెక్ట్ ముత్యాల నరసింహులు గౌడ్,యువ నాయకులు కంసాన్పల్లి బాలరాజ్,దినేష్ సాగర్,శివ చారి, అన్వారీ రాజు, అఖిబ్, రమేష్, తుప్పుడు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్







**పటాన్‌చెరు ఆగస్టు 30 నవ సంఘర్షణ**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం శ్రీ కన్వెన్షన్‌లో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ ఓనమ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పృథ్వీరాజ్ పాల్గొని, నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు, కేరళ సోదర సోదరీమణులకు ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఓనమ్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. మహాబలి చక్రవర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా కేరళ సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు.
ఓనమ్ పండుగ స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం, సంపద నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అభిమాని వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నోముల భగత్ కుమార్



**నిడమనూరు, ఆగస్టు 30 నవ సంఘర్షణ**
నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన మునగ శ్రీరాములు, పద్మ దంపతుల కుమారుడు, నోముల భగత్ కుమార్ అభిమాని ఆనంద్ యాదవ్ వివాహ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. తుమ్మడంకోట మైసమ్మ దేవాలయం సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న నోముల భగత్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రముఖులు, అభిమానులు నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్వాయి వెంకటేశం, క్రాంతి, ముప్పారం శివాలయం మాజీ చైర్మన్ దరీబ్ లింగప్ప, అన్నెబోయిన కొండల్, మేరెడ్డి శ్రీను, చిత్ర శేఖర్, మునగ సైదులు, మునగ యాదయ్య, మచ్చ సైదులు, చల్ల రామయ్య, మేకల అనిల్, కంచి సాయి, రూపని రాములు, మేకల వెంకటేశం, ముదిగొండ్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు,ఆగస్టు 30 నవ సంఘర్షణ**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గౌడ కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా కాటమయ్య బోనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ చుక్క అల్లాజీ గౌడ్, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, అవ్వారి శివలింగం, మేడిగడ్డ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, ఎంగలి ప్రసాద్, ఓగ్గు మహేష్, గౌడ సంఘం నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్,గజ్జె నిరంజన్ గౌడ్,బాలు గౌడ్, మల్లేష్ గౌడ్,రవి గౌడ్, బాలకృష్ణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ ఎస్సై నిశ్చితార్థ వేడుకకు హాజరైన కోయిల్ సాగర్ చందు గౌడ్



**దేవరకద్ర ఆగస్టు 30 నవ సంఘర్షణ**
ధన్వాడ మండల ఎస్సై నిశ్చితార్థ వేడుకకు దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిశ్చితార్థ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# కుర్తివాడలో వైభవంగా అఖండ శివనామ సప్తాహం ప్రారంభం



**పాపన్నపేట, నవ సంఘర్షణ**
పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామ రోడ్డులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అఖండ శివనామ సప్తాహ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏడు రోజుల పాటు నిర్విరామంగా "ఓం నమః శివాయ" నామస్మరణ జరుగనుంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు శ్రీ రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించి సప్తాహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాల భజన మండళ్ల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ – శ్రావణ మాసంలో శివనామ స్మరణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని తెలిపరు

# తీదేడు ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలి

**-రమావత్ రవీంద్ర కుమార్.దేవరకొండ మాజీ శాసనసభ్యులు.**



**దేవరకొండ నవ సంఘర్షణ**
చింతపల్లి మండలం పరిధిలోని తీదేడు ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో తిరుమణి పాపయ్య నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర/ఉత్సవాల్లో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముత్యాలమ్మ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.గ్రామ ప్రజలకు,భక్తులకు ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్య నాయక్, స్థానిక సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ,దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,తులసి రాం,బాలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, దండేటికార్ ప్రసాద్,కాయితి బచ్చిరెడ్డి,మద్రు శ్రీనివాస రావు,మద్రు సురెందర్ రావు ,శివర్ల పర్వతాలు యాదవ్,దాసరి తిరుపతయ్య, తిరుమణి వెంకటయ్య, దాసరి ముత్తయ్య,ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాత్తమాల్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠ

**బీజేపీ ఇన్‌చార్జ్ పైడి ఎల్లారెడ్డి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ**



**ఎల్లారెడ్డి, నవ సంఘర్షణ**
ఎల్లారెడ్డి మండలంలోని మాత్తమాల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. బీజేపీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పైడి ఎల్లారెడ్డి విరాళంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉషాగౌడ్ తోపాటు గ్రామ యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని పలువురు కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్



**రామగిరి, ఆగస్టు 30 నవ సంఘర్షణ**
ఆదివారం రోజు రామగిరి మండలం పన్నూర్‌లోని సాయిరాం గార్డెన్‌లో ఫ్రెండ్స్ కేఫ్ వ్యవస్థాపకులు గంధం శంకర్ --అఖిల దంపతుల కుమారుడు సూర్య విహాన్ మొదటి జన్మదిన వేడుకలకు పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖా చీూణజూ లైన్స్ ఇన్‌స్పెక్టర్ లింగారెడ్డి, వార్డు సభ్యులు చేతి సుధాకర్, నాయకులు శ్రీనివాస్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్త్యాలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**మిడ్జిల్ ,ఆగస్టు 30నవ సంఘర్షణ**
మహబూబ్‌నగర్ పట్టణంలోని వైట్‌హౌస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బీజేపీ నాయకులు బుక్క నవీన్ మరదలి వివాహ వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో జడ్చర్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఆగస్టు 30 నవ సంఘర్షణ**
బీఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు కుమారుడు సాకేత్ రావు--మేఘన వివాహ రిసెప్షన్ హైదరాబాద్‌లోని పీఎస్ఆర్ శుక్లా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ రిసెప్షన్‌కు మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు సాకేత్ రావు--మేఘనలను వారు ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఫెన్సింగ్ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**పూర్తి నష్టపరిహారం అందే వరకు పనులను అడ్డుకుంటాం భూ నిర్వాసితులు**



**రామగిరి,ఆగస్టు 30నవ సంఘర్షణ**
మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పరిధిలో భూ నిర్వాసిత రైతులకు సంబంధించిన భూముల్లో పెన్సింగ్ పనులు చేపట్టడాన్ని రైతులు అడ్డుకున్నారు.తమకు రావాల్సిన పూర్తి నష్టపరిహారం అందజేసిన తర్వాతే పనులు చేపట్టాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు.గతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా వారం రోజుల్లో భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని,అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకుండా,నష్టపరిహారం చెల్లించకుండా పనులు కొనసాగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు."మా భూములపై మాకే పూర్తి హక్కు రైతులకు పూర్తి నష్టపరిహారం అందే వరకు పెన్సింగ్ పనులను కొనసాగించనివ్వం" అని భూ నిర్వాసితులు స్పష్టం చేశారు.అడ్డుకున్న వారిలో రైతులు కొండు లక్ష్మణ్,బాద్రపు శ్రీనివాస్,ఊనగొండ మధుకర్,కొవ్వూరి సురేష్,పానగంటి ప్రశాంత్,మండల శంకర్,మండల శ్రీనివాస్, బర్ల వెంకన్న,జక్కుల శివ,ఎరుకల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవంగరలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు ముమ్మరం





**-గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత లక్ష్యంగా కమిటీ సభ్యులు గ్రామస్థుల ఏకగ్రీవ నిర్ణయంతో ప్రతిష్టాత్మక కమిటీ ఏర్పాటు**

**- ఘనంగా నిర్వహించనున్న ఆవిష్కరణ వేడుక**

**పెద్దవంగర, ఆగస్టు 30 నవ సంఘర్షణ**
: పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గ్రామ యువకులు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రతిష్టాత్మక కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత, అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ లక్ష్యంగా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. కమిటీ అధ్యక్షుడిగా జలగం రంజాన్, వర్కింగ్ అధ్యక్షులుగా యాసారపు భాస్కర్, రాంపాక యాకయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడిగా యాసారపు వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా యాసారపు అనిల్, యాసారపు వీరాస్వామి, రాంపాక శేఖర్, జలగం బిక్షపతి, రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా యాసారపు ప్రవీణ్ (డబ్బ), యాసారపు ప్రవీణ్ ఎంపికయ్యారు.
సహాయ కార్యదర్శులుగా జలగం సందీప్, యాసారపు యాకన్న (బొండం), యాసారపు శ్రీను ఎన్నిక కాగా, సోషల్ మీడియా కార్యదర్శిగా జలగం ప్రభాకర్, సాంస్కృతిక విభాగం బాధ్యతలను మధు (డీజే)కు అప్పగించారు. గౌరవ అధ్యక్షులుగా యాసారపు యాకన్న, యాసారపు కృష్ణ, జలగం బిక్షపతి, జలగం చిరంజీవి, జలగం భూపాల్ నియమితులయ్యారు. ముఖ్య సలహాదారులుగా జలగం లెనిన్, జలగం యాకయ్య, జలగం సుమన్, జలగం సమ్మయ్య, జలగం ఐలయ్య, జలగం కాంతారావు, రాంపాక నవీన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు జలగం రంజాన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థులందరికీ చేరువ చేసేలా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు గ్రామస్థులు అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# కనకదుర్గ కాలనీ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం : ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఉమ్మడి వరంగల్ ,ఆగస్టు 30 నవ సంఘర్షణ**
వరంగల్ నగరంలోనికనకదుర్గ కాలనీలోని జి డబ్ల్యూ ఎం సి పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సి డబ్ల్యూ ఎం సి అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.
చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా పిల్లలు ఆడుకునేందుకు పార్కులో ప్రత్యేక ఆటస్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. చిన్నారుల వయసుకు



అనుగుణంగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కుటుంబాలతో కలిసి పార్కుకు వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అందాన్ని పెంచడంతో పాటు నగర చరిత్రను ప్రజలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.వృద్ధులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా మెడిటేషన్ కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మెరుగుపరచాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పార్కు భద్రత కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుపైనా దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కనకదుర్గ కాలనీ ప్రజలకు మరింత మెరుగైన పచ్చదనం, ఆరోగ్యం, వినోద సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పార్కును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, జి డబ్ల్యూ ఎం సి అడిషనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# పెన్షన్.. టెన్షన్




'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్' పేరు వింటేనే 2.60లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల వెన్నులో వణుకు పుడుతుంది. ఈ స్కీమ్‌తో తమ బ్రతుకులకు భరోసాలేదని వారు ఆందోళన చెందుతున్నారు. 2001-02 బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు ఉద్యోగ విరమణానంతరం ఇచ్చే పెన్షన్ లో మార్పు చేయడానికి బి.కె. భట్టాచార్య నేతృత్వంలో ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీ ప్రతిపాదనలను 2003 ఆగస్టు 23వ తేదీన నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించింది. తదనంతరం అధికారంలోకి వచ్చిన యూపిఏ ప్రభుత్వం 2004 జనవరి 1వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వ సర్వీసులో చేరిన ఉద్యోగులకు నూతనంగా నేషనల్ పెన్షన్ (ఎన్పీఎస్) విధానం అమల్లోకి తెచ్చింది. 2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కొలువులో చేరిన సుమారు 2.60లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ పింఛన్ పథకం పరిధిలోకి వచ్చారు. ఇది తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్య కాదు. దేశవ్యాప్తంగా సుమారు 97లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ పింఛన్ స్కీమ్ పరిధిలో ఉన్నారు. అయితే అనాధిగా అమల్లో ఉన్న ఓల్డ్ పెన్షన్ విధానంలోకి వచ్చే ఉద్యోగులకు ఎంప్లాయిస్ కాంట్రిబ్యూషన్ లేకుండానే ఉద్యోగి రిటైర్‌మెంట్ తర్వాత చివరి బేసిక్ మూల వేతనం నుంచి 50 శాతం సర్వీసు పెన్షన్ రూపంలో అందుతుంది. అలాగే తనకు వచ్చిన పెన్షన్ నుంచి 40 శాతం సొమ్మును ఏకకాలంలో తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. దీంతో ఉద్యోగికి, అతని కుటుంబానికి రిటైర్‌మెంట్ తర్వాత కూడా ఓ భరోసా దొరికేది. కానీ, సిపిఎస్ పెన్షన్ స్కీం పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు పెన్షన్ ఓ టెన్షన్ అయి కూర్చుంది. ఎందుకంటే సిపిఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పెన్షన్ షేర్ మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడి ఉంటుంది. దీంతో పదవి విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగి రిటైర్‌మెంట్ జీవితం ప్రశ్నార్థకమైంది. రాజ్యాంగంలోని 309వ అధికరణ ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించి చత్తీస్ ఘడ్, రాజస్థాన్, జార్కండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఓల్డ్ పింఛన్ విధానం (ఓపిఎస్)ను అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం "వన్ నేషన్, వన్ ట్యాక్స్" నినాదం ప్రతిధ్వనిస్తున్న మన దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన పెన్షన్ చట్టాలు అమలు జరుగుతుండటం విచారకరం. కేంద్ర ప్రభుత్వం మెమో - 41 ప్రకారం ప్రభుత్వం 2019 నుంచి ప్రభుత్వ వాటాను 10 శాతం నుంచి 14 శాతానికి పెంచింది. అలాగే మెమో - 57 ప్రకారం 2004 కు ముందు నోటిఫికేషన్‌ల ద్వారా తదనంతరం ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. గెజిట్ నెంబర్ -178 ప్రకారం 2021 నుంచి చనిపోయిన కేంద్ర ప్రభుత్వ ఎన్‌పిఎస్ ఉద్యోగుల నామినీకి ప్రాన్ అకౌంట్లో ఉన్న ఉద్యోగి కాంట్రిబ్యూషన్ కు చెందిన సొమ్మును ఉద్యోగి కుటుంబానికి ఇస్తూ వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ ను మంజూరు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ సంస్కరణల్లో ఏ ఒక్క సంస్కరణను కూడా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదు. అలాగే సిపిఎస్ తో ఆర్థిక భద్రత కోల్పోవడంతో పాటు రిటైర్‌మెంట్ తర్వాత హెల్త్‌కార్డు సదుపాయం లేని ఆరోగ్య భద్రత ను కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఓపిఎస్ విధానంలో ఒక ఉద్యోగి సర్వీస్ కాలాన్ని బట్టి దాదాపుగా చివరి నెల బేసిక్ సాలరీలో 50 శాతం ప్రతినెల పెన్షన్ తో పాటు డిఏ పెరుగుదల మాదిరిగానే డిఆర్ కూడా వర్తిస్తుంది. అయితే సిపిఎస్ విధానంలో ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ (ప్రాన్) లోని మొత్తంలో 40 శాతం నిధిని ప్రభుత్వం అన్యుటీలలో పెట్టిబడి పెట్టి దానిపై వచ్చే రాబడి రూ.లక్షకు సుమారు రూ.500ల నుంచి రూ.800 మాత్రమే వచ్చే అవకాశం ఉంది. వాస్తవానికి పీఎఫ్ఆర్డీఏ-2004 (పింఛన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలఫ్‌మెంట్ అథారిటీ) చట్ట ప్రకారం సిపిఎస్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మూల వేతనం నుంచి 10శాతం, డిఏలో 10శాతం ప్రతినెల ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్లో జమ చేయాలి. అంతేస్థాయిలో ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ (ప్రాన్) లో జమ చేయాలి. ఇలా జమ అయిన పెన్షన్ సొమ్మును సిఆర్ఏ (సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ) బాధ్యతగా నిర్వహించి ఈ నిధిని నేషనల్ పెన్షన్ సిస్టం ట్రస్టు (ఎన్పీఎస్), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిట్స్ లిమిటెడ్ (ఎన్ఎస్డీఎల్) ద్వారా షేర్ మార్కెట్ లో పెట్టి తదుపరి పదవీ విరమణ సమయంలో సర్వీస్ మొత్తంలో ఉద్యోగి, ప్రభుత్వ వాటా మొత్తం నిధిలో నిర్ణీత సొమ్మును నెలవారీగా రిటైర్డ్ ఉద్యోగికి పింఛన్ రూపంలో చెల్లించాలి. కానీ, తెలంగాణలో ఈ ప్రక్రియ కూడా సక్రమంగా జరగడం లేదు. ఉద్యోగికి చెల్లించే ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను నిర్ణిత గడువులోపు చెల్లించని కారణంగా పెన్షన్ సెటిల్‌మెంట్ జరగని కారణంగా రాష్ట్రం లో సుమారు 600 మంది రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగులకు ఆ కొద్దిపాటి నెలవారి పెన్షన్ కూడా రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం తాజాగా సిపిఎస్, ఎన్‌పిఎస్ పథకాలకు ప్రత్యామ్నయంగా యూపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ పెన్షన్ పథకం) ను అమల్లోకి తీసుకువచ్చింది. 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కొత్త పెన్షన్ పథకం వర్తిస్తుంది. దీని ప్రకారం ఉద్యోగి తన పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న బేసిక్ పే సగటులో 50 శాతం కచ్చితంగా పింఛన్ రూపంలో అందుతుందని కేంద్రం పేర్కొంటుంది. కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు మూల వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కానీ, పెన్షన్‌కు కనీస అర్హత సుమారు 10 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకోవాలి. ఉద్యోగి 10శాతం వాటాతో పాటు ప్రభుత్వం క్రమం తప్పకుండా మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పథకంను అడాప్ట్ చేసుకునే అవకాశం ఉంది. కానీ, అదనపు భారంను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి ఉంటుంది.

# తెలంగాణలో కమలనాథుల పీఛేముడ్!

ఉత్తరాది పూర్తిగా తమ కైవసం అయిందని, ఇక దక్షిణాది మీద దండయాత్ర మిగిలిందని కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంబరపడిపోతున్న సమయంలో, 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో జెన్ జీ రోడ్ల మీదికి వచ్చి బీజేపీ ఆశల మీద నీళ్లు చల్లింది. అదే ఉత్తరాదిలో ఇటీవల పలు రాష్ట్రాల్లో జెన్ జీ ఉద్యమం స్ఫూర్తిగా జెన్ ఆల్ఫా కూడా రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు మొదలుపెట్టింది. పాఠశాలల్లో పరిస్థితులు బాగాలేవని, కనీస వసతులు కల్పించాలని, సరైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని, గత మూడు వారాలలో పాఠశాల విద్యార్థులు తరగతి గదుల్లోంచి బయటకొచ్చి ప్రభుత్వ కార్యాలయాలకు ఊరేగింపులు తీసారు. స్కూలు గేట్లకు తాళాలు వేశారు. అధికారుల నుంచి సమాధానం కోరుతూ రోడ్లమీద బైఠాయించారు. వారి డిమాండ్లు చాలా మౌలికమైనవి. వాళ్లకు పాఠాలు సరిగ్గా చెప్పే ఉపాధ్యాయులు కావాలి. తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, రాసుకోవడానికి అవసరమైన బల్లలు, సరైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు, వాడటానికి వీలుగా ఉండే మరుగుదొడ్లు ఈ జెన్ ఆల్ఫా కనీస కోర్కెలు. ఇంకొక పాఠశాల వారైతే స్కూలుకు వెళ్లడానికి సరైన రోడ్డు వేయాలని డిమాండ్ చేసారు. ఇవన్నీ గొంతెమ్మ కోర్కెలు కావు కదా. ఆ పిల్లలు అడగకుండానే ఈ ఏర్పాట్లన్నీ చెయ్యాల్సిన బాధ్యత వాళ్ళ తల్లిదండ్రులు ఓట్లేసి ఎన్నుకున్న ప్రభుత్వాలది కదా. గత మూడు వారాలుగా జెన్ అల్ఫా చేస్తున్న ఈ ఉద్యమాలు భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే జరిగాయి. రాజస్థాన్ హైకోర్టు అయితే దాదాపు 86,934 తరగతి గదులు సక్రమంగా లేనందున మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం చూశాం. జెన్ జీ స్ఫూర్తిగా జెన్ అల్ఫా చేస్తున్న ఈ 'స్కూల్ ఠీక్ కరో' ఉద్యమం అధికార బిజెపికి ఉత్తరాదిన ఊపిరాడని పరిస్థితి సృష్టించింది. బిజెపి, ఆర్ఎస్ఎస్ పదేపదే వల్లెవేసే మన పురాణాల్లో ఒకటైన వామనావతారాన్ని వాళ్లకు బీహార్ రాజధాని పట్నాలో ఆరేళ్ల ఆదిత్య కుమార్ చూపించేశాడు. వామనులు, ప్రహ్లాదులు.. ఇప్పుడు ఆదిత్య కుమార్ వంటి చిన్నవాళ్ళేం చేస్తారులే అనుకుంటే ఫలితం ఎలా ఉంటుందో అప్పుడు చూసాం, ఇప్పుడూ చూస్తున్నాం. బలి చక్రవర్తి నెత్తిన తన వామపాదం పెట్టి తొక్కిన వామనుడి అంశగా కనిపించి ఉంటాడు ఈ ఆదిత్య కుమార్ అనే బుడతడు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి రాజీనామా కోరుతూ అందుకు కారణాలను ఆదిత్య కుమార్ ఏకరువు పెట్టి బిజెపికి చుక్కలు చూపించాడు. ఆరేళ్ల పసివాడిని అదుపులోకి తీసుకొని, ఆ పిల్లవాడి తల్లిదండ్రులను నిర్బంధించి హింసించడాన్ని సామాజిక మాధ్యమాలు విస్తృత ప్రచారం చేసి ఉత్తరాదిన పోలీసు వ్యవస్థ ఎంత అరాచకంగా తయారయిందో ప్రపంచానికి తెలియజెప్పి బీజేపీ ప్రభుత్వాల పరువు తీసాయి. ఆరేళ్ళ పిల్లవాడిని నిర్బంధించి బీహార్ పోలీసులు ఏం సాధించినట్టు? ఉత్తరాది అలా ఉంటే దక్షిణాదిన కేరళ, తమిళనాడు రాష్ట్రాల మీద ఆశ వదులుకున్న బిజెపి ఆంధ్రప్రదేశ్ లో ఏకోశానా నమ్మదగని తాత్కాలిక మిత్రుడి తోక పట్టుకొని ముందుకుపోతున్న స్థితిలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మీద పెట్టుకున్న ఆశలు, అధికారం కోసం కన్న కలలు కూడా నెరవేరవని ఎట్టకేలకు అర్థం చేసుకున్నట్టుంది. 2024లో సగానికి సగం లోకసభ సీట్లు గెలిచిన నాటి జోష్ ఏమాత్రం మిగలని స్థితికి చేరిన బిజెపి తెలంగాణలో త్వరలో పట్టణ ప్రాంతాల్లో జరగనున్న కార్పొరేషన్ల ఎన్నికల్లో తమ సత్తా చాటుకునే వ్యూహాలు రచిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. మరెందుకు ఇటీవల ప్రకటించిన పార్టీ నూతన జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు చోటు లేకుండా చేసింది? ఏం చేసినా తెలంగాణలో అధికారంలోకి రాలేం కాబట్టి తమ శక్తియుక్తులను అక్కడ వృథా చేసుకోవడం అనవసరమని భావించిందా? ఇది తప్పనిసరిగా జనంలోకి వ్యతిరేక సంకేతాలు పంపించే చర్య ఇదిలాఉంటే ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనను సగంలోనే ముగించుకొని తిరిగిరావడానికి కేంద్రమే కారణమై కాంగ్రెస్ పార్టీకి మరో




అస్త్రాన్ని అందించినట్టయింది. రేవంత్ రెడ్డి 10 రోజుల పాటు యునైటెడ్ కింగ్డమ్ (యుకే), అమెరికా దేశాల్లో 'తెలంగాణ రైజింగ్' పేరిట అధికారిక పర్యటన కోసం లండన్ వెళ్లారు. అక్కడి నుండి బోస్టన్, న్యూయార్క్ వెళ్లి ఆగస్టు 30న తిరిగి రావాల్సింది. రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి పర్యటనకోసం నిబంధనల ప్రకారం విదేశాంగ మంత్రిత్వశాఖ నుండి అధికారికంగానే అనుమతి కోరింది. అయితే కేంద్రం యూకే పర్యటనకు అనుమతి ఇచ్చి రాజకీయ కోణంలో అమెరికా పర్యటనకు నిరాకరించి కాంగ్రెస్ చేతికి ఒక దివ్యాస్త్రాన్ని ఇచ్చేసింది. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 23న హైదరాబాద్ తిరిగి వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఉద్దేశించిన తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించి తెలంగాణను అవమానించిందని, వివక్షకు గురి చేసిందని ప్రకటించారు. ప్రధానమంత్రికి ఎరుక లేకుండానే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు విదేశాంగశాఖ అధికారులు అనుమతి నిరాకరించగలరా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నకు అవతలనుండి సరైన జవాబు లేదు. అంతేకాదు, పట్టుమని పది రోజుల ముందు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ 'వైబ్రంట్ గుజరాత్' పేరుతో పెట్టుబడుల సముపార్జన కోసం అమెరికా, కెనడా దేశాల్లో ఎనిమిది రోజులు పర్యటించడానికి అనుమతి ఎలా ఇచ్చారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా స్వరాష్ట్రమైన గుజరాత్ కు పెట్టుబడులు తెచ్చుకునేందుకు తెలంగాణకు అన్యాయం చేశారనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి అనుమతి నిరాకరించడంతో తెలంగాణ ప్రజల్లోకి బలంగానే వెళ్లింది. ఇది తెలంగాణలో ఎప్పుడో ఒకసారి అధికారంలోకి వస్తాం అని కలలు కంటున్న భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం లాభం చేసేది కాదు. అయితే రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీని, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ను కలుసుకోనున్నట్టు ప్రతిపాదించడమే ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించడానికి కారణమని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపించాయి. అయితే మమ్దానితో తనకు ఎటువంటి అప్పాయింట్మెంట్ లేదని స్పష్టం చేస్తూనే ముఖ్యమంత్రి 'ఆయనేం సంఘ వ్యతిరేకశక్తి కాదే, ప్రజలు ఎన్నుకున్న మేయర్' అన్నారు. దానికి కొనసాగింపుగా రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎవరికీ చెప్పాపెట్టకుండా పాకిస్తాన్ ఎందుకు వెళ్ళారు? అది స్నేహపూర్వక దేశమా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కొందరు బిజెపి నాయకులు కూడా న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీని కలుస్తానంటే అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జోహ్రాన్ మమ్దానీ పాకిస్తాన్ కు అనుకూలంగా ఉంటారని, వారి అభిప్రాయం. న్యూయార్క్ మేయర్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన వ్యక్తి. సహజంగానే ట్రంప్ వ్యతిరేకి. ఆయన భారతదేశానికి చెందిన ప్రముఖ సినీ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడు. మీరా నాయర్ ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెలాలో జన్మించారు. జన్మతః భారతీయురాలు. తర్వాత ఆమె విదేశాల్లో స్థిరపడ్డాక జన్మించిన వాడైన మమ్దానీ భారతదేశం పట్ల ఎంతో గౌరవప్రపత్తులు కలవాడు. నేను ఎరిగిన భారతదేశం లౌకికం. నేనెరిగిన భారతదేశం వేరు, ఆర్ఎస్ఎస్ కోరుకునే భారతదేశం వేరు అని కుండబద్దలు కొట్టినవాడు కాబట్టే బీజేపీకి ఆయనపట్ల అంత వ్యతిరేకత. ఒకవేళ రేవంత్ రెడ్డి ఆయనను కలుసుకోదలచినా ఆయన ట్రంప్ కు వ్యతిరేకి అయినంతమాత్రాన, ఆర్ఎస్ఎస్, బిజెపిల భావజాలాన్ని వ్యతిరేకించినంతమాత్రాన అదేదో దేశద్రోహం అన్న రీతిలో పరిగణించడం సరైనది కాదు. పెట్టుబడులు ఆకర్షించడానికో, మరింత నాణ్యమయిన విద్యకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోడానికో అమెరికా పర్యటించదల్చుకున్న రేవంత్ రెడ్డికి అనుమతి ఇవ్వని కేంద్రం ఆర్ఎస్ఎస్ ముఖ్యనేత మోహన్ భాగవత్ పర్యటనతో భారతదేశానికి ఏ లాభం జరుగుతుందని అనుమతి ఇచ్చినట్టు అనే ప్రశ్న ఉత్పన్నం కావడం సహజం కదా. న్యూ యార్క్ ప్రథమ పౌరుడు మమ్దానీ తాను మోహన్ భాగవత్ పర్యటనకు దూరమేనని స్పష్టం చేసాడు. అయినా, లండన్ నుండి తిరిగి వచ్చాక పత్రికలవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన కొన్ని మాటలు ఇక్కడ తప్పనిసరిగా ప్రస్తావించాలి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, ఉన్నతాధికారులైనా ఇతర దేశాలకు పర్యటన నిమిత్తం వెళ్ళినప్పుడు ఆయా దేశాలలోని భారత రాయబార కార్యాలయాలు మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని రూపొందించడమే కాకుండా వాటిని పర్యవేక్షించి ఆ సమావేశాల్లో జరిగే ప్రతి విషయాన్ని నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వానికి పంపించడం అధికారికంగా జరుగుతుంది. ఒకవేళ రేవంత్ రెడ్డి మమ్దానీని కలిసినా, జెడి వాన్స్ ని కలిసినా వారిమధ్య జరిగే సంభాషణలపై అక్షరం పొల్లుపోకుండా కేంద్రానికి నివేదిక అందుతున్నప్పుడు ఆయన పర్యటనను అడ్డుకొని ఏం సాధించినట్టు? దీనివల్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు బిజెపి వ్యతిరేకమని రాష్ట్ర ప్రజలలో ఉన్న అభిప్రాయం మరింత బలపడుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మరికొంత జాగ్రత్తగా ఉండాల్సింది. ముఖ్యమంత్రి అధికార బృందంతో కలిసి యూకే, అమెరికా పర్యటన నిమిత్తం కేంద్రానికి అనుమతి కోసం ప్రతిపాదన పంపినప్పుడు అక్కడినుండి జవాబు వచ్చాకనే పర్యటన తేదీలు ఖరారు చేసుకుని ప్రకటించి ఉంటే సరిపోయేది. అయితే కాంగ్రెస్ కు ఇది రాజకీయంగా లాభం చేకూర్చేదే కాబట్టి ముఖ్యమంత్రి పర్యటనను కేంద్రం అడ్డుకున్నదనే అవమానం దానిముందు చాలా చిన్నదే అనిపిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిన ఉదంతాన్ని కాంగ్రెస్ పార్టీ.. బిజెపి తెలంగాణ వ్యతిరేకి, ముఖ్యమంత్రి పర్యటనకు అనుమతి నిరాకరణ ద్వారా తెలంగాణను అవమానించింది అన్న అంశాన్ని జనంలోకి తీసుకువెళ్లగలిగింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రం నిర్ణయాన్ని ఖండిస్తూ రేవంత్ రెడ్డికి అనుకూలంగా స్పందించడం చూసాం. తెలంగా ణ కాంగ్రెస్‌లో అసమ్మతివాదం జోరందుకుంటున్నదా అన్న వాతావరణం మధ్యలో ఈ వ్యవహారం అంతా ఇక్కడి కాం గ్రెస్ ప్రభుత్వం నెత్తిమీద పాలు పోసిన చర్యగానే భావించాలి.

# నేపాల్ వరదలు ఓ గుణపాఠం

టిబెట్ ప్రాంతంలో సంభవించిన భూకంప తీవ్రతకు హిమనీ నద విస్ఫోటనం జరిగి, వివిధ నదుల్లో నీటి ప్రవాహం పెరిగి, ఆ ఉధృతికి నేపాల్ అతలాకుతమై, వరదలు ముంచెత్తాయి. వరద,బుర ద ఏకమై ఉప్పెనలా మారింది. ఈ ఆకస్మిక పరిణామాల ఫలితంగా చూస్తుండగానే వందలాది మంది ప్రజలు,పర్యాటకులు జల విధ్వంసంలో కొట్టుకుపోయి, విగత జీవులుగా మారిపోయారు. చాలా మంది వరద ప్రవాహంలో గల్లంతైపోయారు. పెద్ద పెద్ద భవంతులు పేకమేడల్లా కూలిపోయా యి. రోడ్లు, వంతెనలు కొట్టుకు పోయాయి. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. నే పాల్ జల విధ్వంసంలో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య అంచనాలను మించి ఉండవచ్చు.
మరణించిన వారిలోను,గల్లంతైన వారిలోను 30 దేశాలకు చెందిన పర్యాటకులున్నట్టు వార్తలు సూచిస్తున్నాయి. ఈ ఆకస్మిక వరదలకు భూకంపం ఒక కారణంగా అగుపిస్తున్నప్పటికీ, ఇంకా ఎన్నో అంశాలు ఈ జల విలయ విధ్వంసానికి కారణంగా పేర్కొంటున్నారు. రహదారులు,వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం వలన భూకంపాలు సంభవిస్తున్నా యి. దీనితో పాటు మానవ తప్పిదాల వలన ఉష్ణోగ్రతలు పెరుతున్నాయి. దీని వలన హిమనీ నదాలు కరగి జల ప్రళయం సంభవించడం జరుగుతున్నది. నేపాల్- చైనా సరిహద్దుల్లోకి వరద ముంచుకొచ్చింది.
భారత దేశానికి కూడా నేపాల్ వంటి పరిస్థితులు దాపురించవచ్చునని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. భారత్ లోని బీహార్,ఉత్తర ప్రదేశ్ లు నేపాల్ లో సంభవించిన వరద బీభత్సానికి ఉలిక్కిపడి, అప్రమత్తమయ్యాయి. నేపాల్ సరిహద్దులో ఉన్న టిబెట్ ప్రాంతంలో సంభవించిన భూకంపం ఈ జల విలయవిధ్వంసానికి కారణం. హిమాలయాల్లో పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటున్న సూచనలు కనిపిస్తున్నాయి. కొండలను పిండి చేసి,ప్రాజెక్టులను నిర్మించడం వంటి కారణాల వలన నదుల సహజ ప్రవాహ గతి మారతున్నది అలాగే ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం వలన హిమనీ నదాలు కరిగి పోవడం జరుగుతున్నది. ఈ కారణాలన్నీ భవిష్యత్తులో



జరిగే జల విపత్తులకు కారణమవుతాయి. వరదలు,భూకంపాలు,తుఫానులు, సునామీలు ఇత్యాదులన్నీ సహజ విపత్తులు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగించి, విధ్వంసం చేసి, కోలుకోలేని విధంగా మానవజీవితాలను అతలాకుతలం చేసిన అనేక సంఘటనలు ఈ ప్రపంచంలో సంభవించాయి. అతివృష్టి వలన వరదలు సంభవించడం, ప్రజా జీవితాన్ని స్థంభింపచేయడం మనం చూస్తున్నాం. నేపాల్ లో సంభవించిన వరదలు కూడా భారీ విపత్తుగా పేర్కొనవచ్చు. జనజీవనానికి తీవ్ర విఘాతం కలిగించి,జీవనోపాధిని దెబ్బతీసి, ప్రాణాలకు,ప్రభుత్వ,ప్రజల ఆస్తులకు నష్టం కలిగించడంలో ప్రకృతి విపత్తుల పాత్ర అధికం. ప్రకృతి వైపరీత్యాల నుండి కోలుకుని,జనజీవనం సాధారణ స్థితికి రావడానికి సుదీర్ఘకాలం పడుతుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రజాజీవనాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వాల,జాతీయ,అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంతైనా అవసరం. మానవ జీవితాలను అతలాకుతలం చేసే ఇలాంటి ప్రమాదాలన్నీ సాధారణ స్థాయిని దాటి తీవ్రమైన స్థితికి చేరడం వలన విపరీతమైన ప్రాణనష్టం జరుగుతున్నది. ప్రకృతి వైపరీత్యాల్లో వాతావరణ పర్యావరణ,సంబంధమైన అంశా లు మిళితమై ఉన్నాయి. నేపాల్ లో సంభవించిన వైపరీత్యం లో కూడా అధిక భాగం మానవ ప్రేరితమే అని చెప్పక తప్పదు. భారత దేశం లోని పలు రాష్ట్రాలు వరదల వలన అస్తవస్తంగా మారుతున్నాయి. చినుకు పడితే చాలు రోడ్లన్నీ జలమయమై పోతున్నాయి. మానవ తప్పిదాలు మహోగ్రరూపం ధరించి మహా ఉపద్రవాలకు కారణభూతమవుతున్నాయి. ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించకపోవడమే ఈ వైపరీత్యాలకు కారణం. నేపాల్ లో జల ఖడ్గం ఝుళిపించిన స్వైర విహార విషాద దృశ్యాలు అత్యంత గగుర్పాటు కలిగిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో భారత్ కూడా అప్రమత్తం కావాలి. కేరళ లోని వయనాడ్ జిల్లాలో సంభవించిన వరదల వలన ఏర్పడిన బురద నీటిలో ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంగతి మన స్మృతి పథం నుండి ఈనాటికీ తొలగి పోలేదు. దేశం లోని పలు రాష్ట్రాల్లో గతంలో అనేకమైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. నేటికీ ప్రకృతి ప్రళయాలు ప్రజలను పలకరిస్తూనే ఉన్నాయి. గతంలో ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించి, ఎన్నో భవనాలు కుప్పకూలిపోయాయి. కొండ చరియలు విరిగి పడ్డాయి. రుద్ర ప్రయోగ, చమోలీ, తెహ్రీ, డెహ్రాడూన్ తదితర చోట్ల సంభవించిన వరద భీభత్సాన్ని మరచిపోలేము. వరదల వలన అనేక మంది చని పోతున్నారు. పర్యాటకులు, తీర్థ యాత్రలకు వచ్చేవారు వరదల వలన అనేక కష్టాలు పడడం చూస్తున్నాం. కేదార్ నాథ్ లో పలువురు ప్రయాణీకులు చిక్కుకు పోయి, అవస్థలు పడిన సంఘటన కూడా గుర్తుండే ఉంటుంది. కుండ పోత వర్షానికి ఇళ్లు మునిగి పోతున్నాయి. వరదల వలన రహదారులు,వంతెనలు కొట్టుకు పోతున్నాయి. ఉత్తరా ఖండ్,హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు గతంలో ఎదుర్కొన్న వరద సమస్యను గూర్చి వివరించనక్కర లేదు. ప్రకృతి విలయాలను ఆపే శక్తి మనకు లేకపోయినా, ఇలాంటి విలయాల వలన జరుగుతున్న ప్రాణనష్టాన్ని ముందు జాగ్రత్త చర్యలతో కొంతవరకు అడ్డుకట్ట వేయవచ్చు. భూతాపాన్ని అరికట్టడం, పర్యావరణ వ్యవస్థను కాపాడడం, భూకంపాలకు, వరదలకు కారణమవుతున్న పరిస్థితులను నివారించడానికి తక్షణ చర్యలను చేపట్టాలి. నేపాల్ లో జరిగిన వరద విలయ తీవ్రతను గుర్తించి, అలాంటి సం ఘటనల వలన ప్రాణ నష్టం జరగకుండా చూడాలి. భవిష్యత్తులో భారత్ లో జల ప్రళయం సంభవించకుండా తక్షణమే ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి.

# జీపీడీపీ లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో మంచిర్యాల జిల్లా

| GPDP (eGramswarj Portal) Online Report 29.08.2026 | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| S.No. | Division Name | Block Panchayat and Equivalent | No of GPs | Achiever (90+) A+ | Front Runner (75-90) A | Total Submitted GPs | Pending GPs Count |
| 1 | Bellampally | Bellampally | 17 | 14 | 3 | 17 | 0 |
| 2 | Bellampally | Bheemini | 12 | 9 | 3 | 12 | 0 |
| 3 | Bellampally | Kasipet | 22 | 20 | 2 | 22 | 0 |
| 4 | Bellampally | Nennel | 19 | 18 | 1 | 19 | 0 |
| 5 | Bellampally | Tandur | 15 | 15 | 0 | 15 | 0 |
| 6 | Bellampally | Vemanpally | 14 | 9 | 5 | 14 | 0 |
| 7 | Bellampally | Kannepally | 15 | 14 | 1 | 15 | 0 |
| Bellampally Total | | | 114 | 99 | 15 | 114 | 0 |
| 1 | Mancherial | Bheemaram | 11 | 10 | 1 | 11 | 0 |
| 2 | Mancherial | Chennur | 30 | 7 | 23 | 30 | 0 |
| 3 | Mancherial | Dandepally | 31 | 28 | 3 | 31 | 0 |
| 4 | Mancherial | Hajipur | 12 | 11 | 1 | 12 | 0 |
| 5 | Mancherial | Jaipur | 20 | 16 | 4 | 20 | 0 |
| 6 | Mancherial | Jannaram | 29 | 12 | 17 | 29 | 0 |
| 7 | Mancherial | Kotapally | 31 | 10 | 21 | 31 | 0 |
| 8 | Mancherial | Luxettipet | 18 | 15 | 3 | 18 | 0 |
| 9 | Mancherial | Mandamarri | 10 | 9 | 1 | 10 | 0 |
| Mancherial Total | | | 192 | 118 | 74 | 192 | 0 |
| Grand Total | | | 306 | 217 | 89 | 306 | 0 |

**నవ సంఘర్షణ**

జీపీడీపీ లో రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచినందుకు డిఎల్పిఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులను అభినందించిన జిల్లా పంచాయతీ అధికారి. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖలో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ (జీపీడీపీ ) ఆన్లైన్ లో నమోదు చేయడంలో రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం జరిగినదని జిల్లా పంచాయతీ అధికారి ఎస్ కిషన్ ఒక ప్రకటన లో తెలుపడం జరిగింది. మంచిర్యాల జిల్లాను ప్రథమ స్థానాలు నిలవడంలో మంచిర్యాల జిల్లా డిఎల్పిఓలు, మండల పంచాయతీ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు కృషి అభినందనీయమని మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిపి నందుకు అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.. మరియు మంచిర్యాల జిల్లా డి ఎల్ పి ఓ సతీష్ కుమార్, ధర్మరాణి మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు,సఫ్దర్ అలీ , అజ్మత్ అలీ, శ్రీనివాస్, అనిల్, సుమన్, శ్రీనివాస్, వెంకటేష్,క్రిష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరపున నరేందర్, శ్రావణ్ కుమార్, సత్యనారాయణ,శ్రీనివాస్, మరియు అందరూ పంచాయతీ కార్యదర్శి లు జిల్లా పంచాయతీ అధికారి ఎస్ కిషన్ కీ శుభాకాంక్షలు తెలుపుతూ సార్ మార్గదర్శకంలో మన జిల్లా ఎల్లప్పుడు ప్రథమ స్థానాలు ఉంటుందని తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు సన్మానం



**నవ సంఘర్షణ మంథని, ఆగస్టు 30**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఆదివారం నిర్వహించిన మేకల మార్కెట్ వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మేకల మార్కెట్ యూనియన్ నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు.మేకల మార్కెట్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరు కాగా యూనియన్ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. మేకల మార్కెట్ అభివృద్ధి, వ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మేకల మార్కెట్ యూనియన్ నాయకులు ఒర్రె సదయ్య యాదవ్, బనుక అంజి, అలువాల తిరుపతి, బత్తిని ఐలయ్య, ఒర్రె సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు..

## అనారోగ్య సమస్యతో బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



**నిడమనూరు నవ సంఘర్షణ**

నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామం లో ఒక బాయిలో మహిళా మృతదేహం తేలాడుతుంది అని గ్రామస్తులు సమాచారం ఇవ్వడం తో నిడమునూరు పోలీస్ సిబ్బంది వెళ్లి బయటికి తీసి పరీక్షించగా పెద్దమాము ముత్తమ్మ అని నిర్ధారణ అయింది వాళ్ల కుటుంబ సభ్యులని విచారించగా ముత్తమ కొన్ని రోజులుగా మోకాళ్ళ సమస్యతో బాధపడుతుందని నొప్పులు ఎక్కువ కావడం డిప్రెషన్ కి గురై ఆదివారం సుమారు ఉదయం 10 ఎవరూ లేని సమయంలో కనిపించకుండా పోయిందని చివరికి బాయిలో శవం అయి కనిపిచింది అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతురాలి అక్క కుమారుడు పెద్దమము ఉపేందర్ ఫిర్యాది మేరకు డెడ్ బాడీని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి.విజయ్ కుమార్ తెలిపారు.

# మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పెన్సింగ్ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**పూర్తి నష్టపరిహారం అందే వరకు పనులను అడ్డుకుంటాం భూ నిర్వాసితులు**



**రామగిరి,నవ సంఘర్షణ**

మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పరిధిలో భూ నిర్వాసిత రైతులకు సంబంధించిన భూముల్లో పెన్సింగ్ పనులు చేపట్టడాన్ని రైతులు అడ్డుకున్నారు.తమకు రావాల్సిన పూర్తి నష్టపరిహారం అందజేసిన తర్వాతే పనులు చేపట్టాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు.గతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా వారం రోజుల్లో భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని,అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకుండా,నష్టపరిహారం చెల్లించకుండా పనులు కొనసాగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు."మా భూములపై మాకే పూర్తి హక్కు రైతులకు పూర్తి నష్టపరిహారం అందే వరకు పెన్సింగ్ పనులను కొనసాగించనివ్వం" అని భూ నిర్వాసితులు స్పష్టం చేశారు.అడ్డుకున్న వారిలో రైతులు కొండు లక్ష్మణ్,బాద్రపు శ్రీనివాస్,ఊనగొండ మధుకర్,కొవ్వూరి సురేష్,పానగంటి ప్రశాంత్,మండల శంకర్,మండల శ్రీనివాస్, బర్ల వెంకన్న,జక్కుల శివ,ఎరుకల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్



**రామగిరి, నవ సంఘర్షణ**

ఆదివారం రోజు రామగిరి మండలం పన్నూర్‌లోని సాయిరాం గార్డెన్‌లో ఫ్రెండ్స్ కేఫ్ వ్యవస్థాపకులు గంధం శంకర్ --అఖిల దంపతుల కుమారుడు సూర్య విహాన్ మొదటి జన్మదిన వేడుకలకు పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖా చీూణజూ లైన్స్ ఇన్‌స్పెక్టర్ లింగారెడ్డి, వార్డు సభ్యులు చేతి సుధాకర్, నాయకులు శ్రీనివాస్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్త్యాలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

**-సర్పంచ్ నేలపట్ల నరేందర్ రెడ్డి**



**ఆమనగల్లు, నవ సంఘర్షణ**

ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకుతోటపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంతో పాటు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించారు. టోర్నమెంట్‌లో పలు జట్లు పాల్గొనగా, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ హోరాహోరీగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగడంతో ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. తుది పోరులో పల్లెటూరు బాయ్స్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎన్ఎన్ఆర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. గ్రామ సర్పంచ్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. టోర్నమెంట్‌కు సహకరించిన స్పాన్సర్లను ఈ సందర్భంగా అభినందించారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను తరచూ నిర్వహించాలని కోరారు. టోర్నమెంట్ విజయవంతం కావడంతో క్రీడాకారులు, యువత, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, వీరేష్, వార్డ్ సభ్యులు బాలు,సాజిద్, డీకే, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య,సీనియర్ నాయకులు వట్టికోట కృష్ణ యువనాయకులు శివకుమార్ రెడ్డి, కే రాజు, మల్లేష్ సార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**మిడ్జిల్ నవ సంఘర్షణ**

మహబూబ్‌నగర్ పట్టణంలోని వైట్‌హౌస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బీజేపీ నాయకులు బుక్క నవీన్ మరదలి వివాహ వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో జడ్చర్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# గదా టాటూ అండ్ పియర్సింగ్ స్టూడియోను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు






**రామగిరి, నవ సంఘర్షణ**

ఆదివారం రోజు రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్లపల్లి రాజమల్లు కుమారుడు గొల్లపల్లి నరేష్ నూతనంగా ఏర్పాటు చేసిన 'గదా టాటూ అండ్ పియర్సింగ్ స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ప్రారంభించారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించిన అనంతరం నిర్వాహకుడు నరేష్‌కు మంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.నూతనంగా ఏర్పాటు చేసిన ఈ స్టూడియో దినదినాభివృద్ధి చెందాలని, వ్యాపారంలో యువత మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, స్థానిక సర్పంచ్ కొండవేణి దివ్య సుధాకర్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**నవ సంఘర్షణ మహబూబ్నగర్ జిల్లా**

గోపాల్ పేట్ మండలం పోల్కేపహాడ్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ బక్కమ్మ మనవరాలు వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులు వైష్ణవి ఉభాను ప్రకాష్ లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ ఎన్. ఎస్.యు.ఐ అధ్యక్షుడు చరణ్ రాజ్, సీనియర్ నాయకులు తిరుపతయ్య,ఎంట్ల రవి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**నవ సంఘర్షణ మహబూబ్నగర్ జిల్లా**

పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి పట్టణం కేంద్రంలో శ్రీలక్ష్మీ కృష్ణ గార్డెన్ లో ఆంజనేయులు ఉమన్నెమ్మ కొడుకు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శ్రీనాథ్ ఉ లక్ష్మి హీరణ్మయి లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఇందు గార్డెన్ లో శబరి ఉరాకేష్ ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శబరి ఉరాకేష్ లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పద్మావతి శ్రీనివాస గార్డెన్ లో అనిత రాజ వర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు వివాహానికి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులు రమ్య రెడ్డి ఉ కిరణ్ కుమార్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ ఎన్.ఎస్. యు. ఐ అధ్యక్షుడు చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌లో 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారా కూల్చివేత..



**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

నిత్యం మతసామరస్యం, మైనారిటీల సంక్షేమం గురించి ఇండియాకు నీతులు చెప్పే పాకిస్తాన్.. ఆ దేశంలో మాత్రం అది పాటించడం లేదు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉంటుంది. ఈ విషయం ఇప్పుడు మరోసారి రుజువైంది. పాకిస్తాన్‌లో ఉన్న 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారాను అక్కడి ప్రభుత్వం కూల్చివేసింది. దీనిపై అక్కడి సిక్కు సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.పాకిస్తాన్‌లోని క్వెట్టా పట్టణంలో 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారా ఉంది. దీని పేరు గురుద్వారా శ్రీ గురు సింగ్ సభ. ఒకప్పుడు ఈ ప్రాంతంలో సిక్కులు ఎక్కువగా ఉండేవారు. వాళ్లంతా ఇక్కడే చేరి ప్రార్థనలు చేసేవాళ్లు. సిక్కుల ఆధ్యాత్మిక సంస్కృతికి, చారిత్రక నేపథ్యానికి ఇది వారసత్వ సంపదగా నిలిచింది. అలాంటి, పవిత్ర గురుద్వారాను తాజాగా అక్కడి ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చేసింది. అది కూడా ఒక షాపింగ్ మాల్ నిర్మాణం కోసం ఈ గురుద్వారాను కూల్చేశారు. అయితే, ఈ గురుద్వారాను ఒక ప్రైవేటు బిల్డింగ్‌కు అమ్మేశారని అక్కడి ఒక సిక్కు నేత చెప్పాడు. కానీ, ఈ విషయంలో అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. అయితే, ఇలా గురుద్వారా కూల్చేయడంపై అక్కడి సిక్కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే మొదటి ఘటన కాదంటున్నారు. ఇది ఒక బిల్డింగును కూల్చడం కాదని, తమ మతపరమైన సంప్రదాయాలు, జ్ఞాపకాల్ని చెరిపేయడమే అని వారు విమర్శిస్తున్నారు. ఈ కూల్చివేతను నిరసిస్తూ అక్కడి సిక్కులు బలూచిస్తాన్ హైకోర్టును ఆశ్రయించారు. కానీ, ఈ కూల్చివేతను అడ్డుకునేందుకు కోర్టు నిరాకరించింది. గతంలో ఈ ప్రాంతంలో 12 చారిత్రక గురుద్వారాలు ఉండేవి. ఇప్పుడు రెండు మాత్రమే ఉన్నాయి.

# రష్యా చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్‌లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్..!



**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

రష్యా లోని పలు ప్రాంతాలపై ఉక్రెయిన్ డ్రోన్‌ల తో విరుచుకుపడింది. కిరిషి ప్రాంతంలోని ఒక చమురు శు ద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి చేయడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గతంలో ఇదే కర్మాగారాన్ని కీవ్ తీవ్రంగా దెబ్బతీయడంతో మాస్కో తిరిగి పునరుద్ధరించింది. మరికొద్ది రోజుల్లో కర్మాగారంలో పనులు తిరిగి ప్రారంభం అవ్వాల్సి ఉండగా ఈ దాడి జరగడం గమనార్హం. రోజుకు నాలుగు లక్షల బ్యారెళ్ల సామర్థ్యంగల ఈ ప్లాంట్ డీజిల్, గ్యాసోలిన్, ఫ్యూయల్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఉక్రెయిన్ ప్రయోగించిన దాదాపు 494 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది. ఈ నెలలో 20కి పైగా రిఫైనరీలపై ఉక్రెయిన్ దాడులు చేసినట్లు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌కు సరఫరాను కొనసాగించడానికి.. డీజిల్ ఎగుమతులపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దాడులకు ప్రతిస్పందనగా ఉక్రెయిన్ ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. వరుస దాడులు కొనసాగుతుండడంతో రష్యాలో గ్యాసోలిన్ కొరత ఏర్పడింది. మరోవైపు శనివారం తెల్లవారుజామున కీవ్‌పై మాస్కో దాడి చేయడంతో పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గిడ్డంగిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 38 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోవడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పేలుడు పరికరాలను గుర్తించి, నిర్వీర్యం చేయడానికి పైరోటెక్నిక్ బృందాలు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

# 18,600 అడుగుల ఎత్తులో డేరింగ్ ఆపరేషన్

**రోగిని కాపాడిన ఆర్మీ**



**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

లద్దాఖ్‌లోని నన్ కున్ పర్వత శ్రేణి సమీపంలో భారత సైనికులు చేపట్టిన అత్యంత సాహసోపేతమైన 'హై-ఆల్టిట్యూడ్' రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. సుమారు 18,600 అడుగుల ఎత్తులో నిటారుగా ఉన్న కొండవాలు నుంచి ఓ రోగిని సైనిక సిబ్బంది సురక్షితంగా తరలించారు. అత్యంత క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఫొటోలను, వీడియోను భారత సైన్యానికి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కోర్ సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. ఈ రెస్క్యూ మిషన్‌కు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆ ప్రాంతంలో గాలులు తీవ్రంగా వీయడంతోపాటు, సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉండటం వల్ల గాలి సాంద్రత తక్కువ. దీంతో హెలికాప్టర్ ఇంజిన్ పనితీరు, రోటర్ లిఫ్ట్, బరువును మోసే సామర్థ్యం తగ్గే పరిస్థితి ఏర్పడింది. రోగి ఉన్న ప్రదేశంలో హెలికాప్టర్‌ను పూర్తిగా ల్యాండ్ చేయడానికి సరైన స్థలం లేదు. ఈ పరిస్థితిని ముందుగానే అంచనావేసి, హెలికాప్టర్ బరువును తగ్గించే చర్యలు చేపట్టింది. రోగి వద్దకు చేరుకున్న తర్వాత పూర్తిస్థాయిలో ల్యాండింగ్ అవసరం లేకుండానే గ్రౌండ్ టీమ్ రోగిని హెలికాప్టర్‌లోకి తరలించింది. తాజా రెస్క్యూ ఆపరేషన్ భారత సైనికుల అసాధారణ నైపుణ్యం, ధైర్యసాహసాలను మరోసారి ప్రపంచానికి చాటింది

# సీన్ రివర్స్..రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్..!

**న్యూఢిల్లీ,నవ సంఘర్షణ**

అంతర్జాతీయ ఇంధన మార్కెట్ లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సీన్ రివర్స్ అయ్యింది. సాధారణంగా ముడి చమురు కోసం రష్యా పై ఆధారపడే భారత్.. ఇప్పుడు అదే రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేసే కీలక దేశంగా అవతరించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల తో రష్యాలోని చమురుశు ద్ధి కర్మాగారాలు తీవ్రంగా దెబ్బతినడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. చమురుశుద్ధి కర్మాగారాలు దెబ్బతినడంతో ఏర్పడిన తీవ్ర ఇంధన కొరతను అధిగమించేందుకు భారత్ నుంచి రష్యా పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఎనర్జీ అనలిటిక్స్ సంస్థ వోర్టెక్సా నివేదిక ప్రకారం.. గత రెండు నెలల్లో (జూలై-ఆగస్టు) రష్యా రిఫైనరీలపై సుమారు 32 సార్లు డ్రోన్ దాడులు జరిగాయి. దీనివల్ల దేశీయంగా పెట్రోల్ ఉత్పత్తి ఏకంగా 70 % పడిపోయింది. ఫలితంగా రష్యాలోని పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రష్యా ప్రభుత్వం తన దేశం నుంచి పెట్రోల్, డీజిల్ ఎగుమతులను నిషేధించింది. ఈ నేపథ్యంలో భారత్ గత రెండు




నెలల్లో దాదాపు 10 లక్షల బ్యారెళ్ల పెట్రోల్‌ను రష్యాకు సరఫరా చేసింది. భారత్‌తోపాటు తుర్కియే, మొరాకో కూడా రష్యాకు ఇంధనాన్ని అందిస్తున్నాయి. గుజరాత్‌లోని వడినార్‌లో ఉన్న నయారా ఎనర్జీ రిఫైనరీ నుంచే ఈ ఎగుమతుల్లో ఎక్కువ భాగం జరిగినట్లు వాణిజ్య వర్గాలు తెలిపాయి. ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రాస్‌నెఫ్ట్‌కు వాటా ఉండటం గమనార్హం. మరోవైపు ప్రపంచంలో మూడో అతిపెద్ద రిఫైనరీగా ఉన్న భారత్ తన సామర్థ్యాన్ని 272 ఎంఎంటీపీఏ నుంచి 300 ఎంఎంటీపీఏకు పెంచుకోవడం ద్వారా గ్లోబల్ రిఫైనింగ్ హబ్‌గా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటోందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేర్కొన్నారు.జుఇవషఔఅజవ దీథీఖఅష్త్ర అదే సమయంలో ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాల నేపథ్యంలో భారత్ తన ముడి చమురు దిగుమతులను కూడా విస్తృతం చేసుకుంది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకున్న భారత్.. ఇప్పుడు 41 దేశాల నుంచి కొనుగోలు చేస్తోంది. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా నిలిచిపోవడంతో రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. అయితే కెప్లర్ డేటా ప్రకారం ఆగస్టులో దిగుమతులు కాస్త తగ్గి 2.1 మిలియన్ బ్యారెళ్లకు చేరాయి. అయినప్పటికీ దేశ మొత్తం దిగుమతుల్లో 40 % వాటాతో భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యానే కొనసాగుతోంది.

# సీజేపీకి రాజకీయ లక్ష్యాలు ఉండొచ్చు..

**రాజకీయాలకు అతీతంగా ఉంటేనే మేలు**

**సోనమ్ వాంగ్‌చుక్**

**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి బహుశా రాజకీయ లక్ష్యాలు ఉండి ఉండవచ్చని ఉద్యమకారుడు, పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీజేపీతోపాటు, గత నెలలో తాను చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సహా అనేక అంశాలపై మాట్లాడారు. అయితే, సీజేపీ రాజకీయాలకు అతీతంగా ఉంటేనే బాగుంటుందని సలహా ఇచ్చారు. "సీజేపీకి, దాని ఫౌండర్ అభిజీత్ దీప్కేకు రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు అనిపిస్తోంది. అయితే, ఈ విషయాన్ని వారేమీ నాకు చెప్పలేదు. ఇది నా అంచనా మాత్రమే.రాజకీయ లక్ష్యాలు ఉండటంలో



తప్పులేదు. సీజేపీ రాజకీయంగా మారితే యువతకు అనేక అవకాశాలు వస్తాయనేది నిజం. కానీ, ఇలాంటి ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా, తటస్థంగా ఉంచితేనే మంచిది. ప్రజలు సీజేపీని నిష్పక్షపాతంగా నడిచే యువత, విద్యార్థుల ఉద్యమ శక్తిగా చూస్తున్నారు. తటస్థంగా ఉంటూ, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే సంస్థ అని భావిస్తున్నారు. ఇలా ఉంచితేనే అనేక లక్ష్యాలు సాధించవచ్చు. రాజకీయ శక్తిగాకంటే ఉద్యమ శక్తిగా ఉంచడమే మంచిది. అయితే, సమాజం నుంచి ఏమీ ఆశించకపోవడానికి సీజేపీ నేతలేమీ సన్యాసులు కాదు. నేను విశ్లేషించినంత వరకు వాళ్లు రాజకీయ శక్తిగా మారుతారు" అని వ్యాఖ్యానించారు. అభిజీత్ దీప్కే గతంలో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయంపై తనకు అవగాహన లేదన్నారు. ఇక, తాను ఆమరణ దీక్ష చేస్తున్న సమయంలో దీక్ష విరమింపజేసే అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సంప్రదించామని, కానీ, ఈ విషయంలో ఆయన నుంచి సరైన స్పందన రాలేదన్నారు. ఈ విషయం పార్లమెంట్‌కు చేరాలని తాము భావించామన్నారు. రాహుల్ గాంధీ తమ దీక్షాస్థలికి వచ్చుంటే, అప్పుడు విషయానికి చాలా ప్రాధాన్యం దక్కేదని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. కానీ, దీక్ష చేస్తున్నప్పుడు, ముగిసిన తర్వాత ఆయన తనను సంప్రదించలేదని వెల్లడించారు.

# కాబోయే ప్రధాని విజయ్ అంటూ జోరుగా ప్రచారం..

**-అధికార కూటమిలో కలకలం..!**

**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

తమిళనాడు లో అధికారంలో ఉన్న 'తమిళగ వెట్రి కళగం ', దాని మిత్రపక్షం కాంగ్రెస్ మధ్య రాజకీయ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ని దేశానికి కాబోయే ప్రధానిగా కీర్తిస్తూ కొందరు టీవీకే నేతలు , మద్దతుదారులు చేస్తున్న ప్రచారం కూటమిలో తీవ్ర కలకలం రేపుతున్నది. ఈ పరిణామంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విజయ్‌ని ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం వెనుక పార్టీ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనుకునే కొందరు టీవీకే నేతల ప్రయత్నం ఉన్నప్పటికీ.. ఇది కూటమి జాతీయ రాజకీయ వైఖరిపై గందరగోళం సృష్టిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తొలుత అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు విజయ్‌పై ప్రశంసలకే పరిమితమయ్యారు. కానీ ఇప్పుడు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, ఉత్తర భారతదేశంలో ప్రచార వీడియోల రూపంలోకి విస్తరించింది. ఇది బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా



మారింది. ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన సర్వే ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రధాని అభ్యర్థిగా ఎవరికి మద్దతిస్తారని అడిగిన ప్రశ్నకు.. రాహుల్ గాంధీ తర్వాత 9 శాతం మద్దతుతో విజయ్ మూడో స్థానంలో నిలిచారు. టీవీకే-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే విజయ్‌ని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ నేతలు అసహనంగా ఉన్నారు. మంత్రులు అభిమానుల్లా వ్యవహరిస్తున్నారని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ ఇటీవల చేసిన విమర్శలు ఈ అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి. గతంలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా సమర్థించిన డీఎంకేతో పొత్తును వదులుకుని కాంగ్రెస్ పార్టీ టీవీకేతో చేతులు కలుపడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారాయి. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి మాట్లాడుతూ.. విజయ్ ప్రచారం ఒక ఎన్నికల వ్యూహమేనని, అయితే నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంలో రాహుల్ గాంధీకి ఎవరూ సాటిరారని స్పష్టంచేశారు. ఈ వివాదంపై శనివారం మధురైలో రాష్ట్ర మంత్రి నిర్మల్ కుమార్ స్పందిస్తూ.. విజయ్ పట్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఆకాంక్షలు ఉన్నాయని, రాజకీయ పరిస్థితులను బట్టి సీఎం విజయ్ సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడం వాస్తవానికి జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీని ముందుంచి, దక్షిణాదిలో విజయ్ ప్రజాదరణను ఉపయోగించుకోవాలన్నది కాంగ్రెస్ పార్టీ వ్యూహం. కానీ తాజా పరిణామాలతో ఆ వ్యూహం దెబ్బతిని, కూటమి భవిష్యత్తు, నాయకత్వ ప్రాధాన్యతలపై నీలినీడలు కమ్మాయి.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలి..

**యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, నవ సంఘర్షణ**

క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవిత ను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎలాంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు.ఇవాళ మన్ కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ..



ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు. 'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజ మద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు. వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 46 శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

# బిజినెస్

## ఈ వారమూ ఐపీఓల సందడి

**మెయిన్‌బోర్డు, ఎస్‌ఎంఈ విభాగాల్లో ఏడు కంపెనీల ఇష్యూలు**




ప్రైమరీ మార్కెట్‌లో ఈ వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్‌బోర్డు, ఎస్‌ఎంఈ విభాగాల్లో కలిపి మొత్తం ఏడు కంపెనీలు తమ పబ్లిక్ ఇష్యూలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. దీంతో కొత్తగా మార్కెట్‌లోకి వచ్చే షేర్లపై ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. మెయిన్‌బోర్డు విభాగంలో పర్పుల్ స్టైల్ ల్యాబ్స్ ఐపీఓ ఆగస్టు 31న ప్రారంభమై సెప్టెంబర్ 2న ముగియనుంది. అలాగే రేస్ ఆఫ్ బిలీఫ్, దీపా జువెలర్స్ ఇష్యూలు సెప్టెంబర్ 1న ప్రారంభం కానున్నాయి. ఈ కంపెనీల ఐపీఓలకు సంబంధించి ఇన్వెస్టర్లు ధర, ఇష్యూ పరిమాణం, లాట్ సైజు వంటి అంశాలను పరిశీలించి పెట్టుబడి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఎస్‌ఎంఈ విభాగంలో అశుతోష్ ఫైబర్, శాంతి ఇనార్గానిక్స్, ఫైకెమ్ టెక్నాలజీస్, ఫార్మ్‌పీస్ కంపెనీలు ఐపీఓల ద్వారా నిధులు సమీకరించనున్నాయి. చిన్న, మధ్య తరహా సంస్థల షేర్లపై ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లకు ఈ ఇష్యూలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు ఇప్పటికే ఐపీఓలు పూర్తి చేసుకున్న అగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్ సహా మొత్తం ఎనిమిది కంపెనీలు ఈ వారం స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. దీంతో ప్రైమరీ మార్కెట్‌తో పాటు సెకండరీ మార్కెట్‌లోనూ ఈ వారం సందడి నెలకొనే అవకాశం ఉంది.

## మళ్లీ పెరగనున్న బంగారం ధరలు?

**వచ్చే వారం స్వల్పంగా పెరిగే అవకాశం**




అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ మారకం విలువలో హెచ్చుతగ్గులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో ఈ వారం బంగారం ధరల్లో ఒడిదుడుకులు కనిపించాయి. వారం ప్రారంభంలో స్థిరంగా కొనసాగిన పసిడి ధరలు.. వారాంతానికి వచ్చేసరికి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు కొంత ఊరట లభించింది. అయితే వచ్చే వారం బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా వడ్డీ రేట్లపై కీలక నిర్ణయాలు వెలువడే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి పెరిగితే.. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. దీంతో పసిడికి డిమాండ్ పెరిగి ధరలు స్వల్పంగా పైకి కదిలే అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా డాలర్ విలువలో మార్పులు, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు కూడా బంగారం ధరలకు దిశానిర్దేశం చేయనున్నాయి. అయితే వచ్చే వారం నమోదయ్యే పెరుగుదల భారీగా ఉండకపోవచ్చని, స్వల్ప స్థాయిలోనే ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఏథర్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్

**రూ.99,999కే 'కోణార్క్'.. 200 కి.మీ వరకు రేంజ్**



ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ మరో కొత్త స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 'కమ్యూనిటీ డే 2026' కార్యక్రమంలో 'ఏథర్ కోణార్క్' పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. రోజువారీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ స్కూటర్‌ను రూపొందించినట్లు ఏథర్ తెలిపింది.

ఏథర్ కోణార్క్ 100 నుంచి 200 కిలోమీటర్ల వరకు రేంజ్‌తో అందుబాటులోకి రానుంది. సంస్థ అభివృద్ధి చేసిన ఐదో తరం 'బెడ్‌రాక్' బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌ను ఇందులో ఉపయోగించారు. ఈ బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌పై ఏథర్ 10 ఏళ్ల వారంటీని అందిస్తోంది. దీంతో బ్యాటరీ పనితీరు, దీర్ఘకాలిక వినియోగంపై వినియోగదారులకు మరింత భరోసా కల్పించేందుకు కంపెనీ ప్రయత్నిస్తోంది.

**కొత్త ఛార్జింగ్ సొల్యూషన్**

అదే కార్యక్రమంలో అపార్ట్‌మెంట్లలో ఎలక్ట్రిక్ స్కూటర్లను సులభంగా ఛార్జ్ చేసుకునేందుకు 'ఏథర్ నోడ్' పేరుతో కొత్త ఛార్జింగ్ సొల్యూషన్‌ను కూడా సంస్థ పరిచయం చేసింది. అలాగే ఇప్పటికే వినియోగంలో ఉన్న పాత స్కూటర్ల బ్యాటరీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు 'ఏథర్ ట్రూ హెల్త్' రిపోర్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

తక్కువ ధరలో రోజువారీ ప్రయాణాలకు అనువైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించడంతో పాటు ఛార్జింగ్, బ్యాటరీ ఆరోగ్యంపై వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఏథర్ ఈ కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

# స్పోర్ట్స్

## 15 ఏళ్లకే కెప్టెన్సీ.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన వైభవ్..!




పదిహేనేళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ మరో ఘనత సాధించాడు. అత్యంత పిన్నవయస్కుడిగా పలు రికార్డులు నెలకొల్పిన వైభవ్.. ఈసారి కెప్టెన్సీ చేపట్టాడు. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికైన ఈ కుర్రాడు.. సెమీఫైనల్లో సారథిగా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయపడడంతో.. డిప్యూటీ అయిన వైభవ్ ఈస్ట్ జోన్ పగ్గాలు అందుకున్నాడు. తద్వారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతి చిన్నవయస్కుడైన సారథిగా చరిత్ర సృష్టించాడీ డాషింగ్ ఓపెనర్. విధ్వంసక ఆటకు కేరాఫైన వైభవ్ పదిహేనేళ్లకే కెప్టెన్‌గా జట్టును నడిపించాడు. 2024లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. రెండేళ్లకే సారథిగా అవకాశం దక్కించుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఉన్న అతడు.. ఆదివారం సౌత్ జోన్‌తో సెమీఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ చేతికి గాయమవ్వడంతో అతడు మైదానం వీడగా.. వైభవ్ బాధ్యతలు తీసుకున్నాడు. తనకంటే రెండింతలు వయసులో పెద్దవారైనా మహమ్మద్ షమీ, అభిమన్యు ఈశ్వరన్, ముకేశ్ కుమార్‌లకు 15 ఏళ్ల వైభవ్ నాయకత్వం వహించడం విశేషం.

**రివ్యూ హిట్టే..**

మొదటిసారి దులీప్ ట్రోఫీ ఆడుతున్న వైభవ్ నాయకుడిగా తొలి మ్యాచ్‌లోనే బౌలింగ్, ఫీల్డింగ్ మార్పులతో ఆకట్టుకున్నాడు. ముకేష్ కుమార్ ఓవర్లో ఆర్యన్ జుయల్ ఆడిన బంతి..ఎడ్జ్ తీసుకోగా వికెట్ ఒడుపుగా అందుకున్నాడు. అయితే.. అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. తటపటాయిస్తూనే రివ్యూ తీసుకొని విజయవంతమయ్యాడు వైభవ్. దాంతో, తొలి రోజే సెంట్రల్ జోన్ జట్టు 266 పరుగులకే ఆలౌటైంది. రింకూ సింగ్(60), అర్యన్ జుయల్(46)లు మాత్రమే పర్వాలేదనిపించారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో అభిజిత్(3-38), ముకేశ్ కుమార్(3-56)లు మూడేసి వికెట్లు తీయగా.. షమీ, ఖురేషిలు రెండేసి వికెట్లతో రాణించారు. ఐపీఎల్‌లో రికార్డు శతకాలతో జాతీయ జట్టులోకి వచ్చిన వైభవ్ జింబాబ్వే పర్యటనలో మెరిశాడు. ఇప్పుడు దేశవాళీలోనూ అదరగొడుతున్నాడీ కుర్ర సంచలనం. ప్రతిసారి తుఫాన్ ఇన్నింగ్స్‌లతో వార్తల్లో నిలిచే వైభవ్ ఈసారి బంతితో మ్యాజిక్ చేశాడు. ఎడమ చేతివాటం స్పిన్నరైన అతడు.. నార్త్ ఈస్ట్ జోన్‌పై నాలుగు బంతుల్లోనే రెండు వికెట్లతో ఔరా అనిపించాడు. బ్యాటుతో 8 పరుగులే చేసినా ఆ రెండు వికెట్లతో ఈస్ట్ జోన్ సెమీస్ చేరడంలో తనవంతు పాత్ర పోషించిన అతడు.. తాను బౌలింగ్ చేస్తాననే విషయం కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదని చెప్పాడు. నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై నాలుగు బంతుల్లోనే 2 వికెట్లు తీసి ఆశ్చర్యపరిచాడు. తమ జట్టు సెమీస్ చేరడంలో కీలకమైన అతడు 'నేనూ వికెట్లు తీయగలను అని మా కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదు' అని పేర్కొన్నాడీ యువ సంచలనం. ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ 210 పరుగులతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.

## థాయ్‌లాండ్‌పై షఫాలీ మెరుపులు..

**-ఆలౌట్ తప్పించుకున్న భారత్..!**



మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. పసికూన థాయ్‌లాండ్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ(64) అర్ధ శతకంతో చెలరేగగా.. టీ20ల్లో అరంగేట్రం ప్రతీకా రావల్(22) మెరిసింది. అయితే.. థాయ్ బౌలర్లు మిడిలార్డర్‌ను దెబ్బతీశారు. దాంతో.. టీమిండియా ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు చివరి దాకా నిలబడి పరువు కాపాడారు. ఫలితంగా ప్రత్యర్థికి 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది హర్మన్‌ప్రీత్ సేన. దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టును థాయ్‌లాండ్ బౌలర్లు భయపెట్టారు. టాస్ ఓడి టీమిండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన థాయ్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టారు. ఓపెనర్లు స్మృతి మంధాన(19), షఫాలీ వర్మ(64)లు దూకుడుగా ఆడి శుభారంభమిచ్చారు. అయితే.. సువాన్‌చొనారతి మెరుపు త్రోకు మంధాన వెనుదిరిగింది. 34వ తొలి వికెట్ పడగా అరంగేట్రం ప్లేయర్ ప్రతికా రావల్(22) జతగా షఫాలీ చెలరేగింది. ప్రత్యర్థి బౌలర్లకు దడపుట్టిస్తూ 8 ఫోర్లు, 3 సిక్సర్లు బాదింది. ప్రతీక కూడా బ్యాట్ ఝులిపించగా స్కోర్ పరుగులు తీసింది. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరిని ఔట్ చేసిన సులీపోర్న్ లవోమి(3-26) థాయ్‌కు బ్రేకిచ్చింది. అనంతరం మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజులో నిలవకపోవడంతో భారత స్కోర్ వేగం తగ్గింది. ఆఖర్లో క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు పోరాడడంతో థాయ్ ముందు 160 పరగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా.

## టెస్టుల్లో నో బాల్స్‌పై గవాస్కర్ కీలక కామెంట్స్..

**వారికి ఫైన్ విధించాలని సూచన..!**




భారత్, శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచులో ఈజీగా గెలిచేలా కనిపించిన టీమిండియా.. చివరిరోజు నాలుగు వికెట్లు తీయలేక మ్యాచును డ్రా చేసుకుంది. శ్రీలంక బ్యాటర్ సోనాల్ దినూష అద్భుత పోరాటంతో జట్టుకు ఓటమిని తప్పించాడు. అయితే ఈ మ్యాచ్ ద్వారా భారత బౌలర్ల నో బాల్ సమస్య మరోసారి తరపైకి వచ్చింది. స్పిన్నర్లు కూడా పదే పదే నో బాల్స్ వేయడం చర్చనీయాంశంగా మారింది. 2020లో టీవీ అంపైర్లు నో బాల్స్ కాలింగ్ ప్రారంభించినప్పటి నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే ఏకంగా 89 నో బాల్స్ వేశాడు. ఈ విషయంపై మాట్లాడిన టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టెస్టుల్లో ఫ్రీ హిట్ రూల్ తీసుకొస్తే.. నో బాల్స్ శాతం తగ్గుతుందని వ్యాఖ్యానించాడు. అయితే ఈ ఆలోచనను భారత దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా ఖండించాడు. "టెస్ట్ క్రికెట్‌లో బ్యాటర్లకు పరుగులు చేయడం ఇప్పటికే చాలా సులువైంది. బౌండరీలను దగ్గరకు జరపడం, ఓవర్‌కు రెండు బౌన్సర్లు మాత్రమే అనుమతించడం వంటి నిబంధనలు ఉన్నాయి. ఇప్పుడు ఫ్రీ-హిట్ కూడా ఇస్తే బ్యాటర్లకు ఇంకా లబ్ధి చేకూరుతుంది. ఓవర్ స్టెప్పింగ్ విషయంలో బౌలర్లకు ఎలాంటి మినహాయింపులు ఉండకూడదు. ఆటగాళ్ల చేతుల్లో ఉండే అతికొద్ది విషయాలలో రన్-అప్ ఒకటి. ఈ రోజుల్లో రన్-అప్ కొలుచుకోవడానికి టేప్ అందుబాటులో ఉంది. అలాంటప్పుడు క్రీజు దాటి అడుగు వేయడానికి ఎలాంటి కారణాలు, సాకులు ఉండకూడదు. నో-బాల్స్ వల్ల మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. దీన్ని వెంటనే అరికట్టాలి" అని గవాస్కర్ పేర్కొన్నాడు. ఫ్రీ-హిట్‌కు బదులుగా ఆర్థికపరమైన జరిమానాలు విధించాలని గవాస్కర్ ప్రతిపాదించాడు. "ప్రతి నో-బాల్‌కూ బౌలర్‌పై జరిమానా విధించాలి. తప్పు రిపీట్ అయితే ఆ ఫైన్ మొత్తాన్ని రెట్టింపు చేయాలి. అంతేకాదు, బౌలింగ్ కోచ్‌కి కూడా బౌలర్ ఫైన్‌లో సగం మొత్తాన్ని జరిమానాగా విధించాలి. అలా సేకరించిన డబ్బును సిరీస్ ముగిశాక జట్టు డిన్నర్ కోసం ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల బౌలర్లలో క్రమశిక్షణ పెరుగుతుంది" అని సన్నీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.



## రెడ్ మిర్చిలా మీనాక్షి చౌదరి.. మట్టికుండతో పూజాహెగ్డే

# ‘ది ప్యారడైజ్’ నుంచి మాస్ జాతర..

### -యూట్యూబ్‌లో నంబర్ 1గా దూసుకెళ్తున్న ‘పేశనాగుల’ సాంగ్!



న్యాచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా నుంచి విడుదలైన ‘పేశనాగుల’ పాట సోషల్ మీడియాలో మాస్ జాతర సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ సాంగ్ యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 ట్రెండింగ్ స్థానానికి చేరి దూసుకెళ్తోంది. ‘ది ప్యారడైజ్’ సినిమాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ‘పేశనాగుల’ పాటకు ఆయన అందించిన పవర్‌ఫుల్ మాస్ బీట్స్ సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ జానపద శైలికి మోడ్రన్ మ్యూజికల్ టచ్ జోడించి రూపొందించిన ఈ పాటకు మంచి స్పందన వస్తోంది.ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన పల్లెటూరి నేటివిటీతో కూడిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు తమ ప్రత్యేకమైన గాత్రంతో ఈ పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. జానపద ఫీల్‌తో పాటు మాస్ ఎనర్జీ కలగలిపిన ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని వర్గాల శ్రోతలను ఆకట్టుకుంటోంది. యూట్యూబ్‌లో విడుదలైన వెంటనే ‘పేశనాగుల’ పాటకు భారీ స్పందన లభించింది. శరవేగంగా వ్యూస్, లైక్స్, షేర్స్ పెరుగుతూ ఈ పాట ఇండియా వ్యాప్తంగా ట్రెండింగ్ జాబితాలో అగ్రస్థానానికి చేరింది. మ్యూజిక్ లవర్స్‌తో పాటు నాని అభిమానులు ఈ పాటను సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు. ముఖ్యంగా పాటలోని పవర్‌ఫుల్ బీట్స్‌కు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో భారీ స్థాయిలో వీడియోలు రూపొందిస్తున్నారు. దీంతో విడుదలైన కొద్ది సమయంలోనే ఈ సాంగ్ సోషల్ మీడియా ట్రెండ్‌గా మారిపోయింది. ‘పేశనాగుల’ పాటలో నాని కనిపించిన మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. న్యాచురల్ నటనతో ప్రేక్షకులను మెప్పించే నాని.. ఈసారి పూర్తి భిన్నమైన, రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నారనే అంచనాలను ఈ పాట మరింత పెంచేసింది. నాని స్క్రీన్ ప్రెజెన్స్, రస్టిక్ మాస్ వైబ్, అనిరుధ్ పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ బీట్స్ కలిసి పాటకు ప్రధాన బలంగా నిలిచాయి. గతంలో ఎన్నడూ చూడని విధంగా నాని ఈ సినిమాలో కనిపించబోతున్నారనే చర్చ అభిమానుల్లో జరుగుతోంది. బ్లాక్‌బస్టర్ ‘దసరా’ తర్వాత నాని, శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ‘ది ప్యారడైజ్’పై మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ‘దసరా’లో నాని రస్టిక్ మాస్ అవతార్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఒదేల.. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’లో అంతకుమించి విభిన్నమైన ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఓటీటీలోకి ‘కొరియన్ కనకరాజు’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన హారర్ కామెడీ చిత్రం ‘కొరియన్ కనకరాజు’. థియేటర్లలో ప్రేక్షకులను కడుపుబ్బా నవించిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4, 2026 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రాబోతుంది. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, సత్య కామెడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యువి క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో అలరించిన ఈ మూవీ ఓటీటీలో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన కనకరాజు (వరుణ్ తేజ్) చెక్కభజన ప్రదర్శనలు చేస్తూ సరదాగా గడిపేస్తుంటాడు. కియా ఫ్యాక్టరీలో పనిచేసే చైత్ర (రితికా నాయక్)ను ప్రేమిస్తాడు. ఇదే సమయంలో కొరియా నుంచి వచ్చిన ఓ గ్యాంగ్‌స్టర్ ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆ ఆత్మ ఎవరిది? దాని లక్ష్యం ఏమిటి? దాని నుంచి బయటపడేందుకు కనకరాజు ఎందుకు కొరియా వెళ్లాల్సి వచ్చింది? అనేదే మిగతా కథ.

### నాగార్జున 100వ సినిమాలో

# క్రేజీ బ్యూటీ ఐశ్వర్య రాజేష్



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం ‘కింగ్ 100’పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమాలో ప్రముఖ నటి ఐశ్వర్య రాజేష్ కూడా భాగమవుతున్నట్లు అధికారికంగా కన్ఫర్మ్ కావడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. నాగార్జున 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. దర్శకుడు ఆర్.ఏ. కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్ ఇటీవల విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మాస్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందనే సంకేతాలను ఈ గ్లింప్స్ ఇచ్చింది. దీంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అక్కినేని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.ఇక ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైన ఐశ్వర్య రాజేష్ ‘కింగ్ 100’లో నటిస్తున్నారనే వార్త గత కొంతకాలంగా ప్రచారంలో ఉంది. అయితే చిత్రబృందం నుంచి ఇప్పటివరకు దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ఐశ్వర్య రాజేష్ స్వయంగా ‘కింగ్ 100’ గ్లింప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఆమె ఈ సినిమాలో భాగమన్న విషయం స్పష్టమైంది. దీంతో నాగార్జునతో ఐశ్వర్య రాజేష్ తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే ఈ సినిమాలో ఆమె పాత్ర ఏమిటి? నాగార్జునతో ఆమెకు ఎలాంటి సంబంధం ఉంటుంది? హీరోయిన్‌గా కనిపిస్తారా లేక కథలో కీలకమైన మరో పాత్ర పోషిస్తారా? అన్న విషయాలపై మాత్రం మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఆమె పాత్రను పూర్తిగా సీక్రెట్‌గా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఇప్పటికే టబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నాగార్జున--టబు కాంబినేషన్ గతంలో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. సుస్మితా భట్ కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ‘కింగ్ 100’కు సంగీతం అందిస్తున్నది రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్. నాగార్జున--డీఎస్పీ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకున్న నేపథ్యంలో, ఈ మైల్‌స్టోన్ మూవీకి ఆయన ఎలాంటి ఆల్బమ్ అందిస్తారన్న ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా టైటిల్ గ్లింప్స్‌కు వచ్చే స్పందనతో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ‘కింగ్ 100’ చిత్రాన్ని డిసెంబర్ 24, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

### అల్లరి నరేష్ చిత్రానికి

# సెన్సార్ అడ్డంకులు..

### టాలీవుడ్‌లో కొత్త టెన్షన్!




టాలీవుడ్‌లో సెన్సార్ నిబంధనలు చిత్రసీమ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. విడుదలకు ముందు వస్తున్న ఊహించని అభ్యంతరాలతో నిర్మాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘రంభ ఊర్వశి మేనక’ సెన్సార్ అడ్డంకుల కారణంగా సెప్టెంబర్ 3న విడుదల కావడంపై సందిగ్ధత నెలకొంది. ఈ చిత్రంలోని రంభ, ఊర్వశి, మేనక పాత్రలు ధరించిన దుస్తులపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ పాత్రలను గ్లామరస్‌గా కాకుండా సాంప్రదాయ చీరలలో చూపించాలని అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. సమస్య పరిష్కారం కాకపోతే మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించాల్సి వస్తుంది.టాలీవుడ్‌లో సెన్సార్ నిబంధనలు చిత్రసీమ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. విడుదలకు ముందు వస్తున్న ఊహించని అభ్యంతరాలతో నిర్మాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘రంభ ఊర్వశి మేనక’ సెన్సార్ అడ్డంకుల కారణంగా సెప్టెంబర్ 3న విడుదల కావడంపై సందిగ్ధత నెలకొంది. ఈ చిత్రంలోని రంభ, ఊర్వశి, మేనక పాత్రలు ధరించిన దుస్తులపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ పాత్రలను గ్లామరస్‌గా కాకుండా సాంప్రదాయ చీరలలో చూపించాలని అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. సమస్య పరిష్కారం కాకపోతే మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించాల్సి వస్తుంది.